ఆదివారం 12-01-2025

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 548 పేజీలు: 4 | ₹6

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

EPAPER.MUNDADUGU.COM

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

### టన్నెల్ నిర్మాణంపై
## ప్రధాని మోడీ హర్షం

- ప్రారంభోత్సవానికి ఎదురుచూస్తున్నట్లు వెల్లడి
- జనవరి 13న ఈ టన్నెల్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు



2లో

### బీర్ల కంపెనీల ఒత్తిడికి
## తలొగ్గేది లేదు

- కొత్త బ్రాండ్లు సరఫరా చేసేవాటిపై దృష్టి
- కంపెనీల ఎంపికలో పారదర్శక విధానం
- సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం



2లో

### భాజపా సీఎం అభ్యర్థి
## అతనే...

- రెండుమూడు రోజుల్లో ప్రకటన రానుంది
- అరవింద్ కేజ్రీవాల్ వెల్లడి



3లో

### క్రీడాకారిణిపై 60మంది
## లైంగిక వేధింపులు

- పోలీసులకు క్రీడాకారిణి ఫిర్యాదు
- మైనర్‌గా ఉన్నప్పుడే జరిగిందని వెల్లడి



2లో

### తిరుపతి ఘటనలో
## బాధితులకు పరిహారం

- పంపిణీ కోసం రెండు బృందాలు ఏర్పాటు
- ఆదివారం నుంచి పరిహారం చెక్కులు అందజేత



3లో

### పతనంలో రూపాయి
## రికార్డులు సృష్టిస్తోంది


- రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది
- మోదీజీ.. దీనిపై మీ సమాధానమేంటి
- కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలు



2లో

### అస్సాంలో 10 నెలల చిన్నారికి
## హెచ్‌ఎమ్‌పీవీ పాజిటివ్

- తొలి హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసు



3లో

ముందడుగు
ఆదివారం
12-01-2025
హైదరాబాద్

## బీర్ల కంపెనీల ఒత్తిడికి
# తలొగ్గేది లేదు

ముందడుగు హైదరాబాద్

తెలంగాణలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకొచ్చే కంపెనీల ఎంపికలో పారదర్శక విధానం పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులను తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేసి.. కనీసం నెల రోజుల నిర్ణీత గడువు ఇవ్వాలని చెప్పారు. కొత్త కంపెనీలను అనుమతించే విషయంలో నిబంధనలకు అనుగుణంగా ఉండాలన్నారు. ఎక్సైజ్ శాఖపై ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్,పలువురు అధికారులతో కలిసి రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బివరేజెస్ కార్పొరేషన్‌కు సరఫరా చేస్తున్న కంపెనీలు కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. ఆయా కంపెనీలు తమ బ్రాండ్ల పేర్లతో దరఖాస్తు చేసుకోవాలని, కంపెనీల నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యం పరిశీలించి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరగాలని చెప్పారు. ఇటీవల యునైటెడ్ బేవరేజస్ కంపెనీ బీర్ల రేట్లను 33.1 శాతం పెంచాలని ఒత్తిడి చేసిన విషయాన్ని అధికారులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ దృష్టికి తీసుకొచ్చారు. కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని, పొరుగున ఉన్న ఏపీ, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బీర్ల ధరలను పరిశీలించాలని రేవంత్ అధికారులకు సూచించారు.

## టన్నెల్ నిర్మాణంపై
# ప్రధాని మోడీ హర్షం

ముందడుగు జాతీయం

జమ్మూకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో 'జడ్ మోడ్' టన్నెల్ నిర్మాణం పూర్తయింది. దీని ప్రయోజనాలను వివరిస్తూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పెట్టిన పోస్టుపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. టన్నెల్ నిర్మాణంపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని.. ప్రారంభోత్సవానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. టన్నెల్ ప్రారంభోత్సవానికి సోన్‌మార్గ్ వచ్చేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. టన్నెల్ అందుబాటులోకి వస్తే పర్యటకం, స్థానిక ఆర్థిక రంగాలకు కలిగే ప్రయోజనాలను చక్కగా వివరించారు. టన్నెల్ సంబంధిత ఫొటోలు, వీడియోలు ఎంతో బాగున్నాయి" అంటూ ప్రధాని కితాబిచ్చారు.

జమ్మూకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో దాదాపు రూ.2,700 కోట్లతో 'జడ్ మోడ్' టన్నెల్ ప్రాజెక్టును చేపట్టారు. కొండచరియలు, మంచు కారణంగా రాకపోకలకు సమస్యగా మారడంతో.. 12 కిలోమీటర్ల రహదారిని సొరంగ మార్గంలో నిర్మించారు. ఇది సముద్రమట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఉంది. జనవరి 13న ఈ టన్నెల్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ విచ్చేయనున్నారు.

## పతనంలో రూపాయి
# రికార్డులు సృష్టిస్తోంది

ముందడుగు జాతీయం

పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా తగ్గిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలన్నారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు.

"చరిత్రలోనే తొలిసారిగా రూపాయి మారకం విలువ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేది. అప్పట్లో నరేంద్ర మోడీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారు. డబ్బు విలువ ఏ దేశంలోనూ ఇంతగా పడిపోదని, అంతా తనకే తెలుసని చెప్పేవారు. మరి ఇప్పుడేమైంది. ఆయనే ప్రధానిగా ఉన్నారు. పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది. అందువల్ల దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలి" అని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

## క్రీడాకారిణిపై 60మంది
# లైంగిక వేధింపులు

ముందడుగు కేరళ

కేరళ రాష్ట్రంలో మైనర్ అయిన ఓ క్రీడాకారిణిపై ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 60 మంది లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. గడిచిన ఐదేళ్లల్లో తనపై 60 మందికి పైగా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని 18 ఏళ్ల ఆ క్రీడాకారిణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను మైనర్‌గా ఉన్నప్పుడే ఇదంతా జరిగిందని తన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు.లైంగిక వేధింపులకు సంబంధించి మహిళ సమాఖ్య నిర్వహించిన కౌన్సిలింగ్ సెషన్‌లో క్రీడాకారిణి తనకు జరిగిన దారుణాల గురించి వివరించింది. 13 ఏళ్ల ప్రాయంలోనే తనపై అత్యాచారం జరిగిందని యువతి తన ఫిర్యాదులో పేర్కొంది.

తన పొరుగింట్లో ఉన్న ఓ వ్యక్తి తనను కొండల ప్రాంతానికి తీసుకెళ్లి ముగ్గురు స్నేహితులతో కలిసి అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపింది. ఆ తర్వాత కోచ్‌లు, క్లాస్మేట్స్, అథ్లెట్స్‌ఎక్కువగా లైంగికంగా వేధించారని వెల్లడించింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు 62 మందిని అనుమానితులుగా గుర్తించారు. వారిలో 40 మందిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు.

ముందడుగు
ఆదివారం 12-01-2025 హైదరాబాద్

## తిరుపతి ఘటనలో
# బాధితులకు పరిహారం

ముందడుగు తిరుపతి



తిరుమల తిరుపతి ఘటనలో బాధితులకు పరిహారం పంపిణీ కోసం తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు.. బోర్డు సభ్యుల తో రెండు బృందాలను నియమించారు. మృతుల కుటుంబాలు, గాయపడిన వారికి ఆదివారం నుంచి ఈ బృందాలు పరిహారం చెక్కులు అందజేయనున్నాయి. విశాఖ, నర్సీపట్నం వెళ్లే బృందంలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీదేవి, మహేందర్‌రెడ్డి, ఎం.ఎస్ రాజు, భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. తమిళనాడు, కేరళ వెళ్లే బృందంలో శ్రీరామమూర్తి, కృష్ణమూర్తి వైద్యనాథన్, నరేష్ కుమార్, శాంతారాం, సుచిత్ర ఎల్ల ఉన్నారు.మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున, కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వనున్నారు. మృతుల కుటుంబాల్లో పిల్లలకు విద్య అందించేందుకు వివరాలు సేకరించనున్నారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరికి రూ.5 లక్షలు చొప్పున, గాయపడిన 31 మందికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నారు.

## భాజపా సీఎం అభ్యర్థి
# అతనే...

ముందడుగు ఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆప్, భాజపా ఒకదానిపై ఒకటి తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో తనకు ఉన్న సమాచారం ప్రకారం భాజపా సీఎం అభ్యర్థి రమేశ్ బిధూడీ అని ఆమ్‌ఆద్మీపార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.

ఇంతకుముందు దిల్లీ సీఎం ఆతిశీ కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. మాకున్న సమాచారం మేరకు రమేశ్ బిధూడీనే భాజపా తన సీఎం అభ్యర్థిగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. రెండుమూడు రోజుల్లో దీనిపై ప్రకటన రానుంది. సీఎం అభ్యర్థి అవుతున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు. దేశ రాజధాని విషయంలో ఆయన విజన్ ఏంటో చెప్పాలి. భాజపా తన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత.. దిల్లీ అభివృద్ధి, ఇతర అంశాలపై సీఎం అభ్యర్థులు చర్చలో పాల్గొనాలి" అని కమలం పార్టీకి కేజ్రీవాల్ సవాల్ విసిరారు.

## అస్సాంలో 10 నెలల చిన్నారికి
# హెచ్ఎమ్‌పీవీ పాజిటివ్

ముందడుగు అస్సాం

అస్సాం రాష్ట్రంలో తొలి హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసు నమోదైంది. 10 నెలల చిన్నారికి హెచ్ఎమ్‌పీవీ సోకినట్లు గుర్తించారు. ఈ సీజన్‌లో ఇదే తొలి కేసు అని అధికారులు శనివారం తెలిపారు. బాధిత చిన్నారి దిబ్రూఘర్‌లోని అస్సాం మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. నాలుగు రోజుల క్రితం చలి సంబంధిత లక్షణాలతో చిన్నారి ఆసుపత్రిలో చేరినట్లు సూపరింటెండెంట్ ధృబజ్యోతి భుయాన్ తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొన్నారు. ఇది సాధారణ వైరస్ అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాగా, 2014 నుంచి దిబ్రూగఢ్ జిల్లాలో 110 హెచ్ఎమ్‌పీవీ కేసులు గుర్తించినట్లు ఐసీఎమ్ఆర్ రీజినల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ బిశ్వజిత్ తెలిపారు.

## రైల్వేస్టేషన్‌లో కూలిన
# ప్రవేశద్వారం పైకప్పు

- శిథిలాల కింద చిక్కుకున్న కూలీలు
- తీవ్ర గాయాల పాలైన వారిని ఆసుపత్రికి తరలింపు

ముందడుగు ఉత్తరప్రదేశ్



ఉత్తరప్రదేశ్ కన్నౌజ్ రైల్వేస్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న ప్రవేశద్వారం పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. దాంతో నిర్మాణ పనులు చేస్తున్న పలువురు కూలీలు శిథిలాల కింద చిక్కుకున్నారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే రెస్క్యూ టీమ్స్ హుటాహుటిన అక్కడికి చేరుకున్నాయి. సహాయక చర్యలు మొదలుపెట్టాయి. శిథిలాల కింది చిక్కుకున్న 11 మందిని వెలికితీశాయి. వారికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆస్పత్రికి తరలించాయి.వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. శిథిలాల కింద చిక్కుకుని ఉన్న మిగతా కూలీలను రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రెస్క్యూ టీమ్స్‌తోపాటు స్థానిక అధికారులు, పోలీసులు ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

ముందడుగు
ఆదివారం
12-01-2025
హైదరాబాద్

# కష్టపడి చదివితేనే విజయం దక్కుతోంది

ముందడుగు, సేవ్ ద గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

ఐదుగురికి బహుమతులు అందజేసిన అతిథులు





ముందడుగు హైదరాబాద్

విద్యార్థులు చదువుకునే వయస్సు అని, కష్టపడి చదువుతేనే విజయం మీ వశమవుతోందని ప్రముఖ గైనిక్ అంకాలజిస్టు డా. స్రవంతి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందడుగు, సేవ్ ద గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో బర్గత్ పుర ఆకాష్ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ గాధిరాజు స్రవంతి, డాక్టర్ స్నిగ్ధ హాజరయ్యారు. విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి ఐదుగురిని విజేతలుగా ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుకునే వయస్సులో చెడు అలవాట్లకు బానిస కావొద్దని, మొబైల్ ఫోన్లకు సాధ్యమైనంత దూరంగా ఉండాలన్నారు. ఒక ప్రణాళిక ప్రకారంగా ముందుకెళితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. అందంగా ముగ్గులు వేసినందుకు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ముందడుగు ప్రతినిధి కోమటి రమేష్ బాబు, ఆకాష్ జూనియర్ కాలేజీ డైరెక్టర్ శ్రీనువాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి. సుధాకర్ రెడ్డి, లెక్చరర్ ఆశా పర్వీన్ అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయోధ్యలో బాలరాముడికి మహాభిషేకం

- ప్రతిష్టించి ఏడాదైన సంధర్బంగా వేడుకలు
- దేశ ప్రజలకు శుభాకాంక్షలు చెప్పిన మోడీ





ముందడుగు అయోధ్య

అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్టాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ సందర్భంగా అయోధ్యలో ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నారు. ప్రధాన వేడుకలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. మొదట బాలరాముడికి మహాభిషేకం నిర్వహించారు. పంచామృతం, సరయూ నది నుంచి తెచ్చిన పవిత్ర జలంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు ఉదయం నుంచే ఆలయంలో క్యూ కట్టారు. కాగా, నేటి నుంచి జనవరి 13 వరకూ ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయి. బాలరాముడికి అభిషేకం చేస్తున్న వీడియో వైరల్ అవుతోంది.

మరోవైపు తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్మాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్దాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామాలయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.

# అక్షరమే ఆయుధం..

## పదునైన అక్షర కవిత్వ సూర్యుడు అలిశెట్టి



సామాజిక బాధ్యతను గుర్తెరిగి సమరమే తన అంతిమ చిరునామా ",గా బతికిన ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్. నవతరంలో చాలా కొద్ది మందికి మాత్రమే తెలిసిన కవి. సంపాదన కోసమో? పేరు కోసమో కాక, కేవలం ప్రజలకోసమే బతికిన కవి అలిశెట్టి ప్రభాకర్. తన కవిత్వాన్ని ప్రజలకోసం వదిలేసి, తను మాత్రం శాస్వతంగా లోకాన్ని విడిచి వెళ్ళిపోయాడు. తన కవిత్వంతో మనముందు పునర్జన్మ ఎత్తాడు నిఖార్సైన, నిక్కచ్చి కవిత్వానికి ఇంత కంటే ఉదాహరణ కావాలా? ప్రతీ పదం.. ప్రతీ అక్షరం ఆచి తూచి కాకుండా సహజంగా అమరింది.ఎక్కడకూడా అవసరంలేని ఒక్క అక్షరం కూడా లేదు. క్షరం కానిది అక్షరమైతే అలాంటి అక్షరాల పూజారి అలిశెట్టి. అక్షరాలను మండించడం, అన్యాయాల్ని ఎండగట్టడం అలిశెట్టికి తెలిసిన ఒకే ఒక విద్య. అందుకే పేదవాడిగానే మిగిలిపోయాడు. జబ్బులతో పేదరికం గబ్బుతో అర్ధాంతరంగా లోకాన్ని విడిచి వెళ్ళిపోయాడు.కవిత్వంగా బతుకుతున్నాడు.జీవితాన్ని జీవితంలాగానే ఆవిష్కరించిన సహజ కవిత్వం సామాజిక కవిత్వం అలిశెట్టిది.

జననం..వర్ధంతి ఒకే రోజు.(జనవరి 12 వతేదీ) వారికి నివాళులులతో..

దేవేందర్ కొన్నే
సామాజిక, రాజకీయ విశ్లేషకులు